ప్రత్యక్ష సాక్షి
తెలుగు దినపత్రిక
RNI No.APTEL/2011/38267

విలేకరులు కావలెను

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయుటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546

సంపుటి : 16 సంచిక : 002 శుక్రవారం 03-07-2026
ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-

# బిఎల్ఏలకు ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే నాయిని కుమార్తె డాక్టర్ శ్రీ గోదారెడ్డి





సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమాన్ని సమర్థ వంతంగా, తప్పుల్లే కుండా పూర్తి చేయాలనే లక్ష్యంతో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కుమార్తె డాక్టర్ శ్రీగోదా రెడ్డి బుధవారం బీఎల్‌ఏ లకు ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు.

గత ఏడు రోజులుగా ప్రతి ఇంటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలు అందజేస్తున్న బీఎల్‌ఏలకు ఫారాలను సరైన విధంగా నింపించే విధానం, ఓటర్ల వివరాలను పొరపాట్లు లేకుండా నమోదు చేయడం, అవసరమైన సవరణలు చేసే విధానంపై ఆమె సవివరంగా సూచనలు చేశారు. అలాగే 2002 ఓటరు జాబితాను ఆధారంగా తీసుకుని అప్పటి పోలింగ్ స్టేషన్ (బూత్) నంబర్లను ప్రస్తుత పోలింగ్ స్టేషన్ నంబర్లతో సరిపోల్చే విధానాన్ని వివరించి, ఈ ప్రక్రియలో పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా 4, 5, 7, 8, 9, 10 డివిజన్ల పరిధిలోని బీఎల్‌ఏలు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమావేశమై ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవం తంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రతి అర్హత కలిగిన ఓటరికి సరైన మార్గదర్శకత్వం అందించి, ఎలాంటి లోపాలకు తావు లేకుండా బాధ్యతా యుతంగా విధులు నిర్వహిం చాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్ర మంలో సంబంధిత డివిజన్ ఇన్‌చార్జీలు, డివిజన్ అధ్యక్షు లు, మాజీ కార్పొరేటర్లు, బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్‌ఏలు), సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల వాతావరణాన్ని తలపించిన అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ హౌస్ ఎలక్షన్స్..





ప్రత్యక్ష సాక్షి కరీంనగర్

ఎన్నికలు ప్రజాస్వామ్యానికి మూలం, ఎన్నికల ద్వారా ఓటు హక్కును ఎలా విని యోగించుకోవచ్చు అనే అంశంపై ఆల్ఫోర్స్ ఈ టెక్నో విద్యార్థులకు గురువారం ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు బాల్యదశ నుండే నాయకత్వపు లక్షణాలను అలవర్చాలని, వివిధ రకాల ఎన్నికల గురించి తెలియపరచాలని, ప్రధానం గా పోటీలో ఉండడానికి చాలా ప్రోత్సాహం అందించాలని మరియు వాటి యొక్క ప్రభావాలను విద్యార్థులకు తెలియజేయడం ద్వారా పాఠశాల వ్యవస్థ చాలా చక్కగా కొనసాగుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్య బద్ధంగా, ఎన్నికల వాతావరణ తలపించే విధంగా నిర్వహిం చిన హౌస్ ఎలక్షన్స్ కార్య క్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఓట్లను అభ్యర్థించడం చాలా కీలకమైనదని, ఎక్కువ ఓట్లు రావడానికి చాలా కృషి చేయా లని ఆయన తెలిపారు. ప్రజా స్వామ్యంలో ఎన్నికలు చాలా కీలకంగా వ్యవరించడమే కాకుండా ప్రజల యొక్క అభివృద్ధి సైతం ఓట్ల మీద ఆధారపడి ఉన్నదని గుర్తు చేశారు. ఓటు హక్కు చాలా విలువైనదని మరియు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసు కొని బాధ్యతయుతమైన ప్రతినిధులను ఎన్నుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పర్యవేక్షణ గాలికి వదిలేసిన బీసీ సంక్షేమ శాఖ అధికారులు

## కాసులకు కక్కుర్తి పడుతున్న ఏ బి సి డబ్ల్యూ ఓ లు..



(ప్రత్యక్ష సాక్షి ప్రతినిధి అనంతపురం)

సత్యసాయి జిల్లా బీసీ సంక్షేమ శాఖ లో పర్యవేక్షణ గాలికి వదిలేసి వదిలేయడంతో వసతిగృహాల పాలన అస్తవ్యస్తంగా మారింది దీంతో వార్డెన్ల అవినీతి అక్రమాలకు అడ్డే లేకుండా పోతుంది.. కోడిగుడ్లు చికెన్ పాలు పెరుగు తదితర నిత్యవసరాలు కొనగోళ్లలో భారీగా అక్రమాలు జరుగుతున్న సమాచారం. ఈ అక్రమాలను అడ్డుకట్ట వేయాల్సిన ఎబి సి డబ్లీవో లు ప్రతినెలా బిల్లులో కమిషన్లు తీసుకొని వసతిగృహల పర్యవేక్షణ గాలికి వదిలేసారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

**కాసులకు కక్కుర్తి పడుతున్న సహాయ సంక్షేమ అధికారులు**

సత్యసాయి జిల్లాలో 4 డివిజన్లు ఉండగా వాటిలో రెండు డివిజన్లో రెగ్యులర్ అధికారులు లేకపోవడం తో హిందూపురం డివిజన్ అధికారికి మడకశిర డివిజన్ ధర్మవరం డివిజన్ అధికారికి కదిరి డివిజన్ బాధ్యతలు ఒక్కొక్కరికి రెండు డివిజన్ల బాధ్యతలు ఇవ్వడంతో వారు వసతిగృహాలను సరిగ్గా పర్యవేక్షణ చేయలేకపోతుండడం వార్డెన్లకు కలిసొచ్చినట్లు అయింది అధికారులు డివిజన్ పరిధిలోని వసతి గృహాలను ఏ టైం లో పర్యవేక్షణ చేస్తున్నారు ఏ అధికారి ఏ వసతి గృహంలో ఉంటున్నారో వారికే తెలియాలి ధర్మవరం అధికారికి ఫోన్లో సంప్రదిస్తే కదిరిలో ఉన్నానని అంటారు కదిరిలో కార్యాలయానికి వెళ్తే ధర్మవరంలో ఉన్నానే అంటారు కానీ ఆ అధికారి మాత్రం ఉ ఒడక తమ సొంత పనులు చేసుకుంటున్నట్లు సమాచారం ఇకపోతే హిందూపురం మరియు మడకశిర డివిజన్లకు ఒక అధికారిని ఉ ండడంతో సుధీ సుదూర ప్రాంతాలైన అమరాపురం ఆగలి రోడ్ల తదితర ప్రాంతాల నుండి ఆమె పర్యవేక్షణ చేయలేకపోతున్నారని పలువురు ఆరోపణలు చేస్తున్నారు..

ఆ అధికారిని పర్యవేక్షణ చేయడానికి వెళుతున్నట్లు రికార్డులో రాసి వార్డెన్ అందర్నీ సమావేశాలకు పిలిచి వసతి గృహాలను స్వయంగా వెళ్లి పర్యవేక్షణ చేసినట్లు రికార్డులు రాస్తుంది అయితే పర్యవేక్షణకు వెళ్లకుండానే వెళ్లినట్లు టి ఏడిఏలు కూడా రాసిస్తున్న చేస్తున్నట్లు తెలిసింది ఒక్కో అధికారికి రెండేసి డివిజన్లు ఇన్చార్జిలుగా నియమించడంతో రోట్టి విరిగి నేతిలో పడినట్లు అయింది ప్రతినెల మెస్ బిల్లులలో తమ వాటా ఇవ్వాల్సిందేనని దిగేసి చెబుతున్నట్లు గుసగుసలు ఆడుతున్నారు.. ఈ అక్రమాలపై ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకొని బీసీ సంక్షేమ శాఖను గాడిలో పెడతారని పలు విద్యార్థి సంఘాలు విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

# నెంబర్ లేకుండా వాహనాలు నడపరాదు.. నడిపితే కఠిన చర్యలు తప్పవు.. ఏసిపి.. టి. సత్యనారాయణ.. సీఐ ప్రవీణ్





సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, ఏసీపి టి. సత్యనారా యణ, హనుమకొండ ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో హనుమకొండ ట్రాఫిక్ పోలీసు లు గురువారం నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై ప్రత్యేక తనిఖీ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ తనిఖీలలో హనుమ కొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగు తున్న 20 వాహనా లను గుర్తించి సీజ్ చేయడం జరిగింది. సీజ్ చేసిన వాహనా లను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచడం జరుగుతుంది. నగర పరిధిలో నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపడం చట్టవిరుద్ధం. ఇకపై కూడా ఇటువంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయి. నెంబర్ ప్లేట్ లేకుండా లేదా నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించినట్లయితే, ఆయా వాహనాలను సీజ్ చేసి చట్టప్రకారం చర్యలు తీసుకొని గౌరవ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచడం జరుగుతుంది.

అందువల్ల నగరంలోని వాహన దారులందరూ తమ వాహనా లకు నిబంధనలకు అనుగుణ మైన నెంబర్ ప్లేట్లను తప్పని సరిగా అమర్చుకొని, ట్రాఫిక్ నియమాలను పాటించి పోలీసు శాఖకు సహకరించ వలసిందిగా హనుమకొండ ట్రాఫిక్ ఏ సి పి టి సత్యనా రాయణ, సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ లు వాన దారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. నిబంధనలు అతిక్రమిస్తూ ప్రమాదాలకు కారణం అవు తున్న వాహనదారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగు తుందని వారు హెచ్చరించారు. ట్రాఫిక్ పోలీసులకు సహకరిం చండి సురక్షితమైన ప్రయాణా న్ని కొనసాగించండి అంటూ వారు విజ్ఞప్తి చేశారు.

# ప్రజలకు మంచి చేయాలని తపనపడే మంచి వ్యక్తి సోనీ భాయ్..

## ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం






సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కాజీపేట్ నివాసి మహ్మద్ యాకుబ్ ఏ సోనీ ఇటీవల కాలం చేయగా..వారి సంతాప సభను గురువారం రోజున పోచమ్మగుడి కమ్యూనిటీ హాల్ - బాపూజీ నగర్ కాజీపేట్ నందు నిర్వహించారు. మొదట సోనీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. వారి కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చా రు. ఈ సందర్భంగా ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యు లు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ నా జీవితం లో సోనీ భాయ్ ఉండడని నేను ఏనాడూ ఊహించలేదు. నాకు సోనీ భాయ్ తో 40 ఏండ్లకు పైగా అనుబంధం. సోనీ భాయ్ మొదటి నుంచి చనిపోయే వరకు నా వెన్నంటి ఉన్నారు ఒక పార్టీ సభ్యుడు అనే కంటే నాకు కుటుంబ సభ్యుడు సోనీ భాయ్. ప్రజలకు మేలు చేసేందుకు సోనీ ఏనాడు వెనుకడుగు వేయలేదు. అనారోగ్యంతో ఉ న్న ప్రజలకు ఏమైనా చేయాలనే తపనతో ఉండేవాడు. ఉద్య మంలో సైతం నాతో పాటు ముందుండి తెలంగాణ కోసం కొట్లాడాడు. భూమి ఉన్నన్ని రోజులు నలుగురికి మంచి చేయాలి, నలుగురి కోసం పని చేయాలని తపనపడే గొప్ప వ్యక్తి సోనీ భాయ్.

సోనీ భాయ్ స్మారకార్థం మదర్సలా చిన్నారులకు సాయం చేస్తాను. ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇంతియాజ్ మాట్లాడు తూ మహ్మద్ యాకుబ్ సోనీ భాయ్ ఒక గొప్ప మనిషి, గొప్ప ఉ ద్యమకారుడు. సోనీ ప్రజలకు సేవ చేసేందుకు ఎంతో శ్రమిం చారు. వినయ్ భాస్కర్ కి ఒక నమ్మకమైన అనుచరుడు, విలువలు కలిగిన నాయకుడు సోనీ. పార్టీలకు అతీతంగా సోనీ భాయ్. సంతాప సభ నిర్వహిం చడం, సమావేశాన్ని నిర్వహిం చిన వినయ్ భాస్కర్ కి, బీఆర్ఎస్ కుటుంబ సభ్యులకు ధన్యవాదములు. మైనార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ సోహెల్ మాట్లాడు తూ...జనం కోసం నాయకుడిని ఒప్పించి మంచి చేసే ప్రయత్నం నిరంతరం చేసిన వ్యక్తి సోనీ. కేవలం ప్రజల కోసమే పని చేసి తనకు ఎటువంటి పదవులు, పేర్లు కోరుకోని నికార్సైన నాయకుడు సోనీ భాయ్. వినయన్న మంచి మిత్రుడిని కోల్పోవడం జరిగింది. సోనీ భాయ్‌కి నిజమైన నివాళి ప్రజలకు మంచి చేయడమే సోనీ భాయ్ కుటుంబానికి బీఆర్ఎస్ అండగా ఉంటుంది.

# రాష్ట్ర ఈసీ మెంబర్‌గా శ్రీరామోజు మోహన చారి నియామకం



ప్రత్యక్ష సాక్షి రంగశాయిపేట

అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నౌండ్ల సంతోష్ చారి , సంఘ బలోపేతం మరియు విశ్వకర్మ సమాజ అభివృద్ధి లక్ష్యంగా వరంగల్ జిల్లా రంగశాయిపేట ప్రాంతానికి చెందిన బ్రహ్మశ్రీ శ్రీరామోజు మోహన చారి గారిని రాష్ట్ర ఈసీ మెంబర్ గా గురువారం రోజున నియమించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు నౌండ్ల సంతోష్ చారి మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ ప్రజలకు విశేష సేవలు అందిస్తున్నారు. వారి సేవలను గుర్తించి ఈ బాధ్యతను అప్పగించడం జరిగింది" అని తెలిపారు. అలాగే భవిష్యత్తులో విశ్వకర్మ సమాజ అభివృద్ధి, సంఘ ఐక్యత మరియు సంక్షేమ కార్యక్రమాల కోసం మరింత కృషి చేస్తూ సంఘాన్ని బలోపేతం చేయాలని ఆకాంక్షించారు, ఈ సందర్భంలో బ్రహ్మశ్రీ శ్రీరామోజు మోహన చారి మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు నౌండ్ల సంతోష్ చారి గారికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియపరిచారు, రాష్ట్ర అధ్యక్షులు నౌండ్ల సంతోష్ చారి గారు, గ్రామ కమిటీ మండల కమిటీ జిల్లా కమిటీ రాష్ట్ర కమిటీ మరియు పలువురు విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ కుల బంధువులు శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా సంఘాన్ని మరింత బలోపేతం చేసి, విశ్వకర్మ సమాజ హక్కులు, అభివృద్ధి, విద్య, ఉపాధి అవకాశాలు మరియు సామాజిక ఐక్యత కోసం కృషి చేస్తామని రాష్ట్ర అధ్యక్షులు బ్రహ్మశ్రీ శ్రీ నౌండ్ల సంతోష్ చారి తెలిపారు. ఈ సందర్భంగా రంగసాయిపేట ప్రాంత ప్రజలు మోహనాచారికి ఈసీ మెంబర్ రావడం పట్ల బక్కి రంజిత్ తాళ్ల పెల్లి అర్జున్ ఆరే కార్తిక్ దూడ పరమేష్ రాజు దుబ్యాల అశోక్ పలువురు అభినందనలు తెలిపారు

# టీఎన్జీవో మాజీ అధ్యక్షులు రామ్ కిషన్ సేవలు అభినందనీయం



ప్రత్యక్ష సాక్షి రంగశాయిపేట

తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో నర్సంపేట మెడికల్ కాలేజీ పరిపాలనాధికారి మరియు టీఎన్జీవో జిల్లా ప్రెసిడెంట్ గజ్జెల రాంకిషన్--విజయ దంపతుల పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన గజ్జెల రాంకిషన్ దంపతులను కలెక్టర్ శాలువాతో సత్కరించి, వారి సుదీర్ఘ ప్రభుత్వ సేవలను కొనియాడారు. ప్రభుత్వ ఉద్యోగిగా ప్రజలకు అందించిన సేవలు ఆదర్శ ప్రాయమని పేర్కొంటూ, పదవీ విరమణ అనంతరం కూడా సమాజ సేవలో చురుకుగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, వై వి గణేష్,ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేన్, రాష్ట్ర మాజీ అధ్యక్షులు కారం రవీందర్ రెడ్డి, రాష్ట్ర మాజీ చైర్మన్ పరిటాల సుబ్బారావు, హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్, వరంగల్ జిల్లా అధ్యక్షులు గాజే వేణుగోపాల్,హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు బూరు రవి మహబూబాద్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ జనగామ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ కాజా ములుగు జిల్లా అధ్యక్షులు పోలరాజు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు విక్రమ్ ,మెదక్ జిల్లా అధ్యక్షులు నరేందర్ ,హైదరాబాద్ సిటీ అధ్యక్షులు శ్రీకాంత్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు యశ్వంత్ ,నిజాంబాద్ జిల్లా అధ్యక్షులు సుమన్ , ఖమ్మం జిల్లా అధ్యక్షులు లు శ్రీనివాస్ ,వరంగల్ జిల్లా కార్యదర్శి పాలకుర్తి సదానందం, కోశాధికారి కిరణ్ వరంగల్ జేఏసీ మాజీ చైర్మన్ పరిటాలసుబ్బారావు ,టీఎన్జీవో రాష్ట్ర మాజీ అధ్యక్షులు కారం రవీందర్ రెడ్డి, సిటీ అధ్యక్షులు శంకేశి రాజేష్, నర్సంపేట అధ్యక్షులు సురేష్ రెడ్డి ,కార్యదర్శి హర్ష, నెక్కొండ అధ్యక్షులు కృష్ణ రాజేష్ మహేందర్ వర్ధన్నపేట అధ్యక్షులు దేవేందర్ కార్యదర్శి రవికుమార్ రూరల్ అధ్యక్షులు ఆనంద్, కార్యదర్శి జోసెఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గద్దల రాజు వంశీధర్ బాబు రమాదేవి, ఇంద్రసేనారెడ్డి, చిరంజీవి , గణేష్ ,సునీత నాయర్ ,రజిత, శ్రీ జ్యోతి, కృష్ణవేణి, ఇందిరా, రజిత, సతీష్ , అర్జున్ పంచాయతీ కార్యదర్శులు జిల్లా అధ్యక్షులు కార్యదర్శి సదానందం,, జేఏసీ భాగస్వామ్య సంఘనాయకులు, వారి బంధుమిత్రుల, చిన్ననాటి మిత్రులు గుండేటి నరేంద్ర కుమార్, బయ్య స్వామి, ధూపం సంపత్, ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దయ్య భీమయ్య దేవుళ్లకు మొక్కులు.. చెల్లింపు



కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టు జగిత్యాల

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో శ్రీ మల్లికార్జున యాదవ సంఘశీ ఆధ్వర్యంలో పెద్దన్న భీమన్న మరియు మైసమ్మ కు మొక్కుబడులు చెల్లించడం జరిగింది . అదే విధంగా వర్షాలు పడి పంటలు బాగా పండాలని పెద్దన్న - బీమన్నా మరియు మైసమ్మ కు బెల్లం అన్నం తో బోనం వండి యాదవ కుల బాంధవులు అందరూ మొక్కులు చెల్లించుకున్నారు.. ఇట్టి కార్యక్రమం లో యాదవ సంఘశీ అధ్యక్షులు సందవేణి గంగన్న.కార్యదర్శి ఆవుల వెంకటేష్.ఉపాధ్యక్షులు సందవేణి సతీష్.క్యాషియర్ కాలువ కొమురయ్య,. సందవేణి బుచ్చన్న.మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం.మాజీ ఉప సర్పంచ్ మారం రాజశేఖర్.వార్డు సభ్యులు ఆవుల రాజశేఖర్. ఆవుల చంద్రశేఖర్.కాలువ మధు.సందవేణి ప్రభాకర్.కాలువ శ్రీనివాస్.పొలాగని నరేష్.జక్కుల శ్రీను. జక్కుల రాము, గంగన్న.యాదవ కులం సంఘశీ సభ్యులు పాల్గొన్నారు.

# హనుమకొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మండల, డివిజన్ అధ్యక్షుల నియామకం : డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

హనుమకొండ జిల్లాలోని పలు మండలాలు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లకు నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను నియమిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వు లు జారీ చేశారు. ఈ మేరకు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఒక అధికారిక ప్రకటనలో వివరాలను వెల్లడించారు.నియోజకవర్గాల వారీగా నియమితులైన నూతన అధ్యక్షుల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి 1. స్టేషన్ ఘన్‌పూర్ నియోజక వర్గం (మండల అధ్యక్షులు) ధర్మసాగర్ మండలం..పెసరు రమేష్ వేలేర్ మండలం.. మురావత్ లక్ష్మణ్ 2. వర్ధన్నపేట నియోజకవర్గం (మండల అధ్యక్షులు) హసన్‌పర్తి మండలం..ఆర్. అశోక్ ఐనవోలు మండలం.. ఎన్. మోహన్ గౌడ్ 3.జి డబ్ల్యూ ఎం సి డివిజన్ల వారీగా నూతన అధ్యక్షులు (వర్ధన్నపేట నియో జకవర్గ పరిధి)డివిజన్ 1..చిర్ర రాము గౌడ్,డివిజన్ 2...పుట్ట తిరుపతి.డివిజన్ 44..జక్కుల సదానందం, డివిజన్ 45.. కర్ర హరీష్ రెడ్డి.డివిజన్ 46.. వస్కుల శ్రీనివాస్..డివిజన్ 55..గడ్డం అరుణ్ డివిజన్ 56..కొంక హరిబాబు.డివిజన్ 64..దువ్వ శ్రీకాంత్.డివిజన్ 65.. నందు నూరి సునీల్, డివిజన్ 66: గొర్రె కిరణ్.ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ..నూతనంగా నియమితులైన అధ్యక్షు లందరూ పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి అంకితభావంతో పని చేయాలని పిలుపు నిచ్చారు. తమపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# గోపీ ముదిరాజ్ ప్రాణత్యాగం వెలకట్టలేనిది

## డా.యం.ఉమేష్ రావు,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, శ్రీకాళహస్తి



ప్రత్యక్ష సాక్షి కాళహస్తి

గత వైసిపి పాలకుల ఆగడా లను, అకృత్యాలను భరించ లేక, వారి చట్టవ్యతిరేక కార్య కలాపాలకు ఎదురొడ్డి పోరాడి, వైసిపి నాయకుల కక్ష పూరి తంగా చేసిన దౌర్జన్యానికి బలైన తొట్టంబేడు మండల తెలుగుదేశం పార్టీ బిసి విభా గం నాయకుడు గోపీ ముది రాజ్ ప్రాణత్యాగం వెలకట్ట లేనిది అని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు కొనియాడారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

స్వర్గీయ మేలుపాకు గోపీ ముదిరాజ్ తెలుగుదేశం పార్టీకి సేవలను స్మరించుకుంటూ, కుటుంబ పెద్దను కోల్పోయిన బాధిత గోపీ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ అండగా ఉండాలని, శ్రీకాళ హస్తి నియోజకవర్గ క్యాడర్ మీటింగ్ అనంతరం లోకేష్ ని కలిసి విన్నవించడం జరిగింది.

తెలుగుదేశం పార్టీ,జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ కి మరియు శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కి వినతి పత్రాన్ని సమర్పించా రు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి,బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉ మేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్,శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్,తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు మణి,నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్,తొట్టంబేడు మండల తెలుగు యువత అధ్యక్షుడు బీమాల చందు, సీనియర్ నాయకులు బీమాల వెంకటేశ్వర్లు, గురుమూర్తి, మేలుపాకు మునిప్రసాద్, మునిరత్నం,దామోదరం,వెంకటయ్య, బీమాల చలపతి, సాయి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్లకు పెన్నులు గిఫ్ట్ ఇచ్చిన రిటైర్డ్ కార్మిక సంఘం అధ్యక్షులు వాసాల శంకర్



పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి పట్టణంలోని కేకే వన్ డిస్పెన్సరీలో డాక్టర్స్ డే ని పురస్కరించుకొని సింగరేణి రిటైర్డ్ కార్మిక అసోసియేషన్ అధ్యక్షుడు వాసాల శంకర్ ఆధ్వర్యంలో డిస్పెన్సరీ లోని డాక్టర్లకు రిటైర్డ్ కార్మికులు శుభాకాంక్షలు చెప్పడం జరిగింది. అంతేకాక డిస్పెన్సరీలో పనిచేస్తున్న డాక్టర్లకు గుర్తుండే విధంగా డాక్టర్ నాగేశ్వరరావు డాక్టర్ శ్రీజ, బండారి విజయకుమార్ లకు పెన్నులు గిఫ్ట్ గా ఇవ్వడం జరిగిందని. ఈ డిస్పెన్సరీలో పని చేసి ములుగు లోని గవర్నమెంట్ హాస్పిటల్ లో గవర్నమెంట్ నర్సింగ్ ఆఫీసర్గా ఉద్యోగము సాధించి బదిలీపై వెళు న్న సుష్మ కు కూడా పెన్ను గిఫ్టుగా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ కార్మిక అసోసియేషన్ ఉపాధ్యక్షులు పోలు సంపత్ ప్రచార కార్యదర్శి దాసరి ఎల్లారం నాయకులు పానుగంటి రాయలింగు జెట్టి రవి చిప్పకుర్తి గట్టయ్య వడ్లకొండ పీరయ్య తుంగ పిండి శంకర్ ఎండి ఖలీల్ కలవల లచ్చన్న వెంకన్నలు పాల్గొన్నారు.

# శంభునిపేటలో ఓటర్ ఐడెంటిఫికేషన్..



ప్రత్యక్ష సాక్షి రంగశాయిపేట

వరంగల్ నగరంలోని శంభుని పేట ప్రాంతంలో గురువారం రోజున కాంగ్రెస్ సీనియర్ మహిళ నాయకురాలు మంతిని సునీత ఆధ్వర్యంలో ఇంటింటా ఓటర్ ఐడెంటిఫి కేషన్ కార్యక్రమానికి నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ కార్పొ రేటర్ కెడల పద్మ జనార్ధన్ పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో నందికుంట బిఎల్ఓ అధికారి పెండెం హైమావతి, స్థానికులు భారీ సంఖ్యలో హాజరై ఓటర్ ఐడెంటిఫికేషన్ పరిశీలించారు.

# విద్యార్థుల పెండింగ్ సమస్యలపై బంధు నిర్వహించిన బీసీ విద్యార్థి సంఘం..



ప్రత్యక్ష సాక్షి కరీంనగర్

విద్యార్థుల పెండింగ్ సమస్యలపై బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు విడుదల చేయలని కోరుతూ గురువారం కరీంనగర్లో బీసీ సంఘాల ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. విద్యార్థుల భవిష్యత్తుకు న్యాయం చేయాలని, విద్యార్థుల ఆర్థిక భారం తీరాలని, కాలేజీల అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని, తక్షణమే అన్ని ఫీజు బకాయిలు చెల్లించాలని ప్రధాన డిమాండ్లతో ఈరోజు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా కాలేజ్ బందుకు పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అనుబంధ సంఘాల నాయకులు మరియు కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# లైంగిక దాడుల బాధితులకు న్యాయం అందించడంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి..

## వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత






సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

లైంగిక దాడులకు గురైన మహిళలు, చిన్నారులకు చట్టబద్ధమైన రక్షణతో పాటు వైద్య, న్యాయ, మానసిక పరామర్శ, పునరావాస సేవలను సకాలంలో అందించడంలో భరోసా కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ తెలిపారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వరంగల్, జనగామ జిల్లాలకు చెందిన భరోసా కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలు మరింత సమర్థవంతంగా కొనసాగేందు కు, సంబంధిత ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయాన్ని బలోపే తం చేయడానికి గురువారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, బాధితుల గౌరవం, గోప్యతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రతి కేసును సున్నితంగా విచారించాలని సూచించారు. కేసు నమోదు నుంచి దర్యాప్తు, వైద్య పరీక్షలు, ఫోరెన్సిక్ ఆధారాల సేకరణ, కౌన్సెలింగ్, న్యాయ సహాయం, పునరా వాసం వరకు ప్రతి దశలో ఎలాంటి జాప్యం లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

ముఖ్యంగా పోక్సో చట్టం కింద నమోదయ్యే కేసుల్లో నిర్దేశిత గడువులో దర్యాప్తు పూర్తి చేసి, కోర్టులో బలమైన సాక్ష్యా ధారాలు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధితులకు అవసరమైన వైద్య సేవలు, మానసిక పరామర్శ, న్యాయ సహాయం ఒకే వేదికపై అందేలా భరోసా కేంద్రం ద్వారా సమర్థవంతమైన సేవలు కొనసాగించాలని సీపీ తెలిపారు.

# వైభవంగా ఉపనయన మహోత్సవ వేడుకలు..

## పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయ రమణారావు



ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

సుల్తానాబాద్ మండలం సుద్దాల గ్రామంలో గురువారం ఉప్పల మల్యాల లలిత చంద్రశేఖర్ శర్మ మనవడు, కృష్ణ కుమార్ వాసవి దంపతుల పుత్రుడు లక్ష్మీ నరసింహ రామ శర్మ కు ఉపనయన బ్రహ్మోపదేశములు వైభవంగా నిర్వహించారు, ఈ కార్యక్రమం లో ప్రభుత్వ విప్ , పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పాల్గొని లక్ష్మీ నరసింహ రామ శర్మను ఆశీర్వదించారు, ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ అంతటి పుష్పలత, మినుపాల డిలేశ్వరావు, మాజీ సర్పంచ్ అశోక్ రెడ్డి, శ్రీ రామ్ కుమార్ స్వరాజ్యలక్ష్మి , రాధాకృష్ణ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్, కొమురవెల్లి అంజయ్య తోపాటు పెద్ద ఎత్తున పలువురు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల హక్కులను ఆపలేరు..




ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపుమేరకు గురువారం ఉప్పల్ బగాయాత్ లో తలపెట్టిన తెలంగాణ ఉద్యమకారుల భూ హక్కుల పోరాటానికి వెళ్తున్నారన్న సమాచారం మేరకు సుల్తానాబాద్ మండలం సుద్దాల గ్రామానికి చెందిన జాగృతి సీనియర్ నాయకుడు బొంకూరి ఐలయ్య యాదవ్ ను పోలీస్ లు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు , ఈ సందర్భంగా ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ ఉద్యమకారుల హక్కులను ఆపలేరన్నారు...


# 4వ రోజుకు చేరిన సింగరేణి అధికారుల దీక్షలు..




పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి ఏరియా సింగరేణి అధికారుల రిలే నిరాహార దీక్షలు నాలుగో రోజుకు చేరిందని ఈ దీక్షలో ఎక్కువ సంఖ్యలో అధికారులు పాల్గొన్నారు, వీరితో పాటు మహిళా అధికారులు కూడా దీక్షలో పాల్గొన్నారు. జీతంలో భాగమైన పిఆర్పి చెల్లింపు విషయంలో జాప్యం జరుగుతున్న దృష్ట్యా, పే అప్గ్రేడేషన్, ఫ్రీ ఎలక్ట్రిసిటీ బిల్, ఫీ రియాంబర్స్మెంట్, కంపెనీకి రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని గత కొద్ది రోజులుగా సింగరేణిలోని 2500 మంది అధికారులు శాంతియుతంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తున్న విషయం తెలిసిందే. కంపెనీ అభివృద్ధికి సమయాభావం లేకుండా కృషి చేసే అధికారులకు ఇలాంటి పరిస్థితి రావడం శోచనీయం అని భావిస్తున్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం, యాజమాన్యం స్పందించి న్యాయమైన డిమాండ్లు తీర్చాలని మందమర్రి ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు ఎస్.రమేష్ తెలియజేశారు ఈరోజు దీక్ష శిబిరంలో అధికారుల సంఘం వైస్. ప్రెసిడెంట్ నాగ వర్ధన్, జాయింట్ సెక్రెటరీ ఆర్. నరేష్ సిహెచ్. రమేష్, సిన్హా ,కార్తీక్, కే.సత్య గౌడ్, ఎం. రామకృష్ణ, కే. కిరణ్ కుమార్, కె. భార్గవ్, మహిళా అధికారులు డాక్టర్. శ్రీజ ,డాక్టర్ గౌతమి, అధికారులు చేస్తున్న ఈ కార్యక్రమానికి సీనియర్ అధికారుల సతీమణులు సఫియా ఖాదర్ , సునీత సంతోష్ ,మాధవి మురళి ఈ కార్యక్రమానికి విచ్చేసి వారి మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఏరియా సీనియర్ జూనియర్ అధికారులు పాల్గొన్నారు.

# అమ్మవారా? వ్యాధా?



ప్రపంచంలో ప్రతి సంస్కృతి, నాగరికత మనిషికి సంక్రమించే వ్యాధులకు ఏదో రకమైన మూఢనమ్మకాలను ఆపాదిస్తూ ఉంటుంది. పూర్వకాలంలో ఈ వ్యాధుల గురించి శాస్త్రీయ అవగాహన లేనప్పుడు, వ్యాధులు దేవతల యొక్క కోప, ప్రకోపాలని భావించే వాళ్ళు. ఆ దేవతలను ప్రసన్నం చేసుకుంటే వ్యాధి తగ్గుతుందని భావించి అందుకోసం బలులిచ్చి, పూజలు, జాతరలు చేసేవాళ్లు (ఇప్పటికీ జాతరలు చాలా చోట్ల జరుగుతూనే ఉన్నాయి). తరం నుండి మరో తరానికి వారసత్వంగా వచ్చేసరికి నమ్మకాలు ప్రబలి కొండొకచో మూఢ నమ్మకాలుగా తయారవుతాయి. ఈ నమ్మకాలు ప్రజలలో ఒక భాగం అవుతాయి. మన భారతదేశంలో విస్తారమైన నమ్మక వ్యవస్థ నిర్మించబడి ఉంది. రకరకాల వ్యాధుల గురించి రకరకాల నమ్మకాలు ఉన్నాయి. అలాంటి నమ్మకాలలో ఇప్పటికి కూడా ప్రబలంగా, సజీవంగా ఉన్న వ్యాధి చికెన్ పాక్స్ (అమ్మవారు).

ఈ చికెన్ పాక్స్ వ్యాధిని 'అమ్మ పోయడం, అమ్మోరు పోయడం, అమ్మ తల్లి వచ్చింది, అమ్మోరు, ఆటలమ్మ, చిన్నమ్మ వారు, శీతాలమ్మ, మాత' ఇలా రకరకాల పేర్లతో అనేక ప్రాంతాలలో అమ్మవారి ప్రభావంగా భావిస్తారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక మూఢనమ్మకాలతో ఈ చికెన్ పాక్స్ ముడిపడి ఉంది. కానీ ప్రపంచంలో ఎక్కడా లేనన్ని అపోహలు మన దేశంలో ఈ చికెన్ పాక్స్ చుట్టూ అల్లుకొని ఉన్నాయి. మారెమ్మ, గంగమ్మలతో ముడివడి చికెన్ పాక్స్ ఆ మాతకు, తల్లికి వచ్చిన కోపంగా భావిస్తారు ('అమ్మోరు' సినిమాలో మీరు చూసే ఉంటారు). ప్రకృతిని ఆరాధించడం సర్వసాధారణం. కానీ ప్రతి సమస్యని, అనారోగ్యాన్ని కూడా నమ్మిన దేవతలతో ముడిపెట్టి చూడడం సాధారణమైపోయింది. ఈ వ్యాధి వైరస్ అనే విషయం చదువుకున్న వారికి తెలిసినా చాలామంది పసుపు నీళ్లు, పత్యాలు అని పాటిస్తూ ఉంటారు (పుస్తకాల్లో, పాఠాల్లో అది వైరస్. ఇంట్లో అయితే అమ్మవారు అది సంగతి, అదీ భయం). పల్లెల్లో అమ్మవారికి కోడిని బలి ఇవ్వడం, వ్యాధి సోకిన పిల్లలకైతే తల్లిపాలు ఇవ్వకపోవడం, పోత పాలు పట్టడం, చెవుల్లో ముక్కుల్లో నూనె చుక్కలు వేయడం, తీర్థాలు పసుపు నీళ్లు పట్టడం, వేపాకు ముద్దలు తినిపించడం లాంటివి చేస్తూ ఉంటారు.

పూజలు, బలులు, ఉపవాసాలు, జాగారాలు, దిష్టి తీయడం ఈ తతంగంలో భాగమే. చికెన్ పాక్స్ వచ్చినప్పుడు దద్దుర్లు దురద పెడుతూ ఉంటుంది. రోగిని పచ్చి వేపాకుపై పడుకోబెడితే దురద ఇంకా ఎక్కువవుతుంది. వ్యాధి సోకిన వారికి అమ్మవారి పేరుతో రోజుల తరబడి స్నానం చేయకపోతే నీటి బుడ్డలలో బ్యాక్టీరియా చేరి మరింత ప్రమాదంగా మారుతుంది. చికెన్ పాక్స్‌ని ఆటలమ్మవారు, చిన్నమ్మవారు అంటారు కదా, ఆటలాడుతే పోతుందిలే అనుకుంటారు. మూఢనమ్మకాలతో వైద్యం చేయించకపోతే ఇతర సమస్యలు వస్తాయి. కొన్నిసార్లు బిడ్డ మరణించే ప్రమాదం కూడా ఉంది. చికెన్ పాక్స్ సాధారణంగా పిల్లల్లో కంటే పెద్దవాళ్లలో తీవ్రంగా ఉంటుంది. ఓ మోస్తరుగా పసుపు యాంటిసెప్టిక్‌గా ఉపయోగపడుతుంది. కానీ దురద నుండి ఉపశమనం ఇవ్వదు. ఈ వ్యాధి సోకినప్పుడు శరీరం, చర్మం, పక్క బట్టలను శుభ్రంగా ఉంచుకోవాలి. జ్వరానికి, దురదకు వైద్యులు సూచించిన మందులను వాడాలి. పిల్లల గోళ్లు కత్తిరించి, పలుచని బట్టలు చేతికి చుడితే వాళ్ళు గోకేసుకోకుండా ఉంటారు. తేలికగా అరిగే బలవర్ధకమైన ఆహారం వ్యాధి సోకిన వారికి ఇవ్వాలి. అంతేగాని ఉపవాసం ఉండకూడదు.

శాస్త్రం ఏం చెప్తుంది అంటే ఈ చికెన్ పాక్స్ 'వరిసెల్లో జోస్టర్ వైరస్' వల్ల కలిగే అంటువ్యాధి. ఈ వ్యాధి సోకినప్పుడు చిన్న దురద బొబ్బలను ఏర్పరిచే చర్మపు దద్దుర్లు ఏర్పడతాయి. అవి చర్మాన్ని కప్పివేస్తాయి. ఛాతీ, వీపు, ముఖంపై ప్రారంభమవుతుంది. తర్వాత శరీరంలోని మిగిలిన భాగాలకు వ్యాపిస్తుంది. దద్దుర్లతో పాటు జ్వరం, అలసట, తలనొప్పి వంటి ఇతర లక్షణాలు ఉంటాయి. ఐదు రోజుల నుంచి ఈ ఏడు రోజులు వరకు దీని ప్రభావం ఉంటుంది.

ఇన్ఫెక్షన్ ఉన్న వ్యక్తి నోటి నుండి వెలువడే తుంపర్ల ద్వారా, శరీరంపై ఉన్న నీటి పొక్కుల స్రావాల ద్వారా పక్క నున్న వారికి ఈ వైరస్ వ్యాపిస్తుంది. ఎండిపోయి చెక్కు కట్టిన చర్మం వల్ల హాని లేదు. ఇలాగా ఈ అంటి వ్యాధి పట్ల జాగ్రత్త వహించి సరైన చికిత్స చేయించాలి. అభివృద్ధి చెందిన దేశాల లో చికెన్ పాక్స్‌కి వ్యాక్సిన్లు 1990లో వాడకంలోకి వచ్చింది. గత పదేళ్లుగా మనం దేశంలో కూడా వారిసెల్లో వ్యాక్సిన్ వాడుకలోకి వచ్చింది. ప్రభుత్వాలు ఉచిత టీకాల జాబితాలో దీనిని చేర్చకపోయినా విరివిగా అందుబాటులో ఉంది.

ఈ అమ్మవార్ల గురించి మరొక విషయం మీకు చెప్పాలి. నా చిన్నప్పుడు అంటే దాదాపు 1976 ప్రాంతంలో మా ఊర్లో గోడల పైన స్టెన్సిల్ కటింగ్ రేకు ఫ్రేములపై నీలిమందు రంగు పూసి ఓ ప్రకటనను గోడలపై రాశారు. పూర్తి ప్రకటన గుర్తు లేకపోయినా విషయం గుర్తుంది. అదేమిటంటే "పెద్దమ్మ వారు.. మసూచి ఆనవాళ్లు తెలిపిన వారికి వెయ్యి రూపాయల బహుమతి" అని. అదేదో ఆనవాళ్లు కనిపెట్టేసి, చెప్పేసి ఆ బహుమతి ఏదో నాకే వస్తే బాగుండునని ఆశ నాకు కలిగింది. కొన్నాళ్ళకి ఆ బహుమతిని పది వేల రూపాయలు దాకా పెంచారు (ఎంత పొగరు వీళ్లకు?! అనుకున్నా. అది పొగరు కాదని, సైన్స్ ఇచ్చిన భరోసా అని తర్వాత అవగాహన కలిగింది). అప్పట్లో "ఆ పెద్దమ్మ వారు ఎవరో, మాకు ఎవరికి కనిపించకుండా ఎక్కడ దాక్కున్నారో?? 'ఏదో నాకు గాని నా స్నేహితులకు గాని ఆ మాటకొస్తే మా ఊరిలో ఎవరికీ దొరకలేదు. బహుమతి కూడా అందలేదు. అది వేరే సంగతి అనుకోండి.

తర్వాత తర్వాత తెలిసింది. పెద్ద అమ్మవారు అంటే అతి భయంకరమైన అంటు వ్యాధి అయిన "మసూచి" అని (పెద్దమ్మవారు, స్ఫోటకం, స్మాల్ పాక్స్ అని కూడా అంటారు). ఆ "పెద్ద అమ్మవారిని" ఈ భూమండలం నుండి తొలగించారని, నిర్మూలించారని, ఇకపై ఆ వ్యాధి ఎవరిని బాధించదని తెలిసింది.

దాదాపు మూడు వేల సంవత్సరాలుగా ప్రపంచాన్ని గడగడలాడించి, కోట్ల మందిని పొట్టను పెట్టుకున్న "మసూచి" (స్మాల్ పాక్స్) అంటువ్యాధి నిరోధించడానికి డాక్టర్ ఎడ్వర్డ్ జెన్నర్ 1796లో వ్యాక్సిన్‌ను కనుగొన్నారు. ఆ వ్యాక్సిన్ గురించి పూర్తిగా ప్రజలకు అర్థమై, అవగాహన చేసుకొని, నమ్మకం పెంచుకొని, వ్యాక్సిన్ అందుబాటులో వచ్చి, అందరూ వ్యాక్సిన్ తీసుకొని ఆ వ్యాధిని పూర్తిగా తొలగించడానికి దాదాపు 200 ఏళ్లు పట్టింది. అంటే ప్రపంచ వ్యాప్తంగా ప్రజలందరూ వ్యాక్సిన్ తీసుకున్న తర్వాత 1980లో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యు.హెచ్.ఒ) భూమిపై మసూచి వ్యాధి పూర్తిగా తొలగి పోయిందని ప్రకటించింది. అంటే ఇకపై భూమిపై ఎవరికి మసూచి వచ్చే అవకాశం లేదన్నమాట.

ఇలాగే రానున్న కాలంలో చికెన్ పాక్స్‌ను కూడా ఈ భూమిపై నుండి పంపించవచ్చు. కాబట్టి ఇవన్నీ వ్యాధులే తప్ప అమ్మవారి కోపతాపాలు, ఆటలు కాదని ప్రజలు గ్రహించాలి.

మతాధిపతులైనా, పీఠాధిపతులైనా, బాబాలైనా జబ్బు వస్తే డాక్టర్ని సంప్రదించాలి తప్ప మంత్రాలు, తాయెత్తులు, పూజలతో, పవిత్ర జలాలతో, ప్రార్థనలతో, యజ్ఞ యాగాదులతో ఎవరూ నయం చేయలేరని చరిత్ర నిరూపించింది. 'కరోనా' దాన్ని మరొకసారి బల్లగుద్ది ప్రపంచానికి చాటి చెప్పింది.

# 'తులసి'తో జ్ఞాపకశక్తి మెరుగు




**భారతీయులు పవిత్రంగా భావించే 'తులసి' ఇప్పటికే మన దేశంలో ఆయుర్వేద ఔషధాల్లో ప్రసిద్ధి చెందింది. అయితే, మనుషుల సంపూర్ణ ఆరోగ్యానికి 'తులసి' దోహదపడుతున్నదని 'అమెరికా నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్' తన పరిశోధనలో తేల్చింది. తులసి జ్ఞాపకశక్తిని మెరుగుపర్చడంతో పాటు రోగనిరోధక శక్తిని పెంపొందిస్తున్నట్టు తాజాగా వెల్లడించింది. దీంతో తులసి మొక్క ప్రాముఖ్యత గ్లోబల్ స్థాయికి చేరినట్లయింది.**

హైదరాబాద్, : తులసి వివిధ రకాల ఒత్తిళ్లను తగ్గించడంతో పాటు రద్దీ ప్రదేశాల్లో నివాసం ఉండేవారిని కాలుష్యం నుంచి కాపాడుతున్నట్టు నివేదిక స్పష్టం చేసింది. పనిచేయడం వల్ల కలిగే శ్రమ, చలి, పెద్ద శబ్దాల నుంచి ఉపశమనం కలిగించడంతో పాటు శరీర సమతుల్యతకు తోడ్పాటు అందిస్తున్నట్టు పేర్కొంది. బీపీ, రక్తంలో చక్కెరలు, కొలెస్ట్రాల్ లెవెల్స్‌ను తగ్గిస్తున్నట్టు పరిశోధనలో తేలింది. డయాబెటిస్, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడేవారికి మంచి ప్రత్యామ్నాయంగా ఉపయోగపడుతున్నదని తెలిపింది. రక్తంలో గ్లూకోజ్‌ను తగ్గించడంతో పాటు లిపిడ్ ప్రొఫైల్‌ను మెరుగుపర్చడం, మానవ శరీరంలోని జీవన క్రియలను పెంపొందిస్తున్నట్టు ఆ నివేదిక వెల్లడించింది.

**జీవన క్రియల పెంపు**
**ఒత్తిడి తగ్గించడంతోపాటు రోగనిరోధక శక్తి పెరుగుతుంది**
**గుండెపోటు రిస్క్ తగ్గుదల**
**'అమెరికా నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్' వెల్లడి**

తులసితో మరిన్ని ప్రయోజనాలు ఇలా..: యాంటీ బ్యాక్టీరియా గుణాలు ఉన్న తులసి అనేక రకాల వైరస్‌లతో పోరాడుతున్నదని, జలుబును నివారించడంతోపాటు హ్యాండ్ శానిటైజర్, మౌత్ వాష్‌గా పనిచేస్తున్నట్టు ఆ పరిశోధనలో వెల్లడైంది. యాంటీ వైరల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాల కారణంగా రోగాల బారిన పడకుండా కాపాడుతున్నదని నివేదిక పేర్కొంది. మనిషి సానుకూల దృక్పథంతో ఉండేందుకు, ఆందోళన, డిప్రెషన్‌కు గురికాకుండా పనిచేస్తున్నట్టు తెలిపింది. మనిషిలో ఒత్తిడిని తగ్గించేందుకు మెదడులోని రసాయనాలైన డొపమైన్, సెరొటొనిన్‌ను బ్యాలెన్స్ చేస్తున్నట్టు నివేదిక స్పష్టం చేసింది. మన దైనందిన జీవనంలో రేడియషన్ల వల్ల కలిగే నష్టం నుంచి మన శరీరాన్ని రక్షించడంలో తులసి సహాయపడుతుందని, హాని కలిగించే పదార్థాల నుంచి కాపాడటంలో భాగంగా కాలేయ ఎంజైమ్‌ల ఉత్పత్తికి తోడ్పాటునందిస్తున్నట్టు నివేదిక వెల్లడించింది. ఈ చర్యతో మన శరీరంలో డీఎన్ఏకు కలిగే నష్టాన్ని తగ్గించి జీవకణాల ఆరోగ్యానికి బాసటగా నిలుస్తున్నట్టు స్పష్టం చేసింది. తులసిలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లామెటరీ, యాంటీయాక్సిడెంట్ల కారణంగా గాయాలను త్వరగా తగ్గిస్తుందని పేర్కొంది. అల్సర్ నిరోధక ప్రభావాలు కలిగి ఉండటం, జీర్ణక్రియ సమస్యలు, కడుపునొప్పి, వాంతులు, విరేచనాల నుంచి ఉపశమనం కలిగిస్తున్నట్టు తెలిపింది. రక్తంలోని లిపిడ్‌ను తగ్గించడం ద్వారా గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడటంతో పాటు గుండెపోటు రిస్క్‌ను తగ్గిస్తుందని 'అమెరికా నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్' తన పరిశోధనలో వివరించింది.

# బొద్దింకలు వ్యాధుల కారకాలు



బొద్దింకల్ని చూడగానే చిరాకు పుడుతుంది. ఈ విషయం అలా ఉంచితే బొద్దింకలు ఎన్నో వ్యాధులకు కారణమవుతాయి. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉండే చిన్నారులు, వృద్ధులు బొద్దింకల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. వీటి ద్వారా వ్యాపించే కొన్ని ముఖ్యమైన వ్యాధుల గురించి తెలుసుకుని ఉండాలి.ఫుడ్ పాయిజనింగ్: అపరిశుభ్ర వాతావరణంలో తిరిగే బొద్దింకలు తాకితే మనం తాగేనీళ్ల, తినే ఆహారం కలుషితమవుతాయి. దీంతో ఫుడ్ పాయిజనింగ్ జరుగుతుంది. దీనివల్ల కడుపునొప్పి, వాంతులు, డయేరియా (అతిసారం), జ్వరం లాంటి సమస్యలు తలెత్తుతాయి. వీటిని ఓరల్ రీహైడ్రేషన్ సాల్ట్ (ఓఆర్ఎస్)తో తగ్గించుకోవచ్చు. కొన్ని సందర్భాల్లో యాంటిబయాటిక్స్ అవసరమూ ఉంటుంది.టైఫాయిడ్: బొద్దింకల నుంచి వచ్చే వ్యాధుల్లో తీవ్రమైనది టైఫాయిడ్. ఇది సాల్మొనెల్లా టైఫి అనే బ్యాక్టీరియా ద్వారా వ్యాపిస్తుంది. కలుషిత జలం తాగినప్పుడు, కలుషిత ఆహారం తిన్నప్పుడు ఈ క్రిమి మన శరీరాల్లో చేరిపోతుంది. తీవ్రమైన జ్వరం, బలహీనత, తలనొప్పి, కొన్నిసార్లు మలబద్ధకం, ఇంకొన్నిసార్లు డయేరియా (అతిసారం).. ఇవి టైఫాయిడ్ లక్షణాలు. క్రిమి సోకిన 12 నుంచి 72 గంటల్లో టైఫాయిడ్ లక్షణాలు కనిపిస్తాయి. తగినంత విశ్రాంతి, యాంటిబయాటిక్స్‌తో దీన్నుంచి విముక్తి పొందొచ్చు.కలరా: బొద్దింకల నుంచి వ్యాపించే మరో వ్యాధి కలరా. అపరిశుభ్రమైన పరిసరాల కారణంగా కలరా సోకుతుంది. అతిసారం, నీళ్ల విరేచనాలు, వాంతులు మొదలైనవి దీని లక్షణాలు. డీహైడ్రేషన్ సమస్య ఉంటే ఐవీ ఫ్లూయిడ్స్, యాంటిబయాటిక్స్ అవసరమవుతాయి. పరిశుభ్రతే ప్రధానం: బొద్దింకల మూలంగా వ్యాధులు రాకూడదనుకుంటే ఇల్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ఆహారంపై మూతలు పెట్టాలి. చెత్తబుట్టలను క్రమం తప్పకుండా కడిగి శుభ్రం చేస్తూ ఉండాలి. అవసరాన్ని బట్టి పెస్ట్ కంట్రోల్ చేయిస్తూ ఉండాలి. చికిత్స కంటే వ్యాధి రాకుండా నివారించుకోవడం ఉత్తమం. అనుకోకుండా బొద్దింకల వల్ల ఫుడ్ పాయిజనింగ్ లాంటి సమస్యలు, ఇతర లక్షణాలు కనిపిస్తే సత్వరమే వైద్య సహాయం పొందాలి.



# ఆవాలలో దాగి ఉన్న ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు..!

ఆవాల గురించి అందరికీ తెలిసిందే. వీటిని మనం ఎంతో కాలం నుంచే వంట ఇంటి పోపు దినుసులుగా ఉపయోగిస్తున్నాం. ఆవ పిండిని ఊరగాయల తయారీలో ఉపయోగిస్తారు. అయితే ఆవాలను కేవలం వంటల్లో ఇలా ఉపయోగిస్తారు కానీ అవి అందించే ఆరోగ్య ప్రయోజనాలు మాత్రం ఎన్నో ఉన్నాయి. ఆవాల్లో అనేక పోషకాలు ఉంటాయి. ఆవాల్లో మెగ్నిషియం, క్యాల్సియం, మాంగనీస్, జింక్, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, ప్రోటీన్లు, ఫైబర్ ఉంటాయి.

ఆవాలు ఘాటైన వాసనను కలిగి ఉంటాయి. వీటిని ఆయుర్వేదంలో పలు ఔషధాల తయారీలో ఉపయోగిస్తారు. ఆరోగ్య పరంగా ఆవాలు మనకు ఎన్నో ప్రయోజనాలను అందిస్తాయి. ఆవాలలో ఫైటో న్యూట్రియెంట్లు, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ప్రతి 100 గ్రాముల ఆవాల్లో సుమారుగా 9.82 మిల్లీ గ్రాముల టోకోఫినా ల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది విటమిన్ ఇ లా పనిచేస్తుంది.

**గుండె ఆరోగ్యంగా..:** ఆవాలలో ఉండే టోకోఫినాల్ వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. కనుకనే ఆవనూనెను వంటల్లో ఉపయోగించాలని ఆయుర్వేద వైద్యులు చెబుతుంటారు, ఇది గుండెకు సంరక్షణను అందిస్తుంది. గుండె పోటు రాకుండా చూస్తుంది. ఆవాల్లో సెలీనియం అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. ఊపిరితిత్తుల సమస్యలను, వాపులను తగ్గిస్తుంది. పోపు దినుసులుగా ఆవాలను ఉపయోగిస్తే అవి ఆకలిని పెంచుతాయి. ఆహారం సరిగ్గా జీర్ణం అయ్యేట్లు చేస్తాయి. గొంతు నొప్పి, దగ్గు, జ్వరం వంటి సమస్యలు ఉన్నప్పుడు మరుగుతున్న నీళ్లలో చిటికెడు ఆవాల పొడి, తగినంత తేనె వేసి ఇస్తే సమస్యలు నియంత్రణలో ఉంటాయి. ఆవాల్లో క్యాన్సర్‌కు వ్యతిరేకంగా పోరాడే గుణాలు ఉంటాయి.

**పాదాల నొప్పులకు..:** ఆవాల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రక్త ప్రసరణను మెరుగు పరుస్తాయి. దీంతో బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. ఆవాలను దంచి వాపు ఉన్న ప్రదేశంలో వేసి కట్టులా కడుతుంటే నొప్పులు, వాపులు తగ్గుతాయి.

ముఖ్యంగా గౌట్ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. అర బకెట్ వేడి నీటిలో ఒక టీస్పూన్ ఆవాల పొడి వేసి కాళ్లను కొద్ది సేపు అందులో ఉంచాలి. దీంతో పాదాల నొప్పులు తగ్గుతాయి. తెల్ల ఆవనూనె చర్మ రంగును మెరుగు పరుస్తుంది. దీన్ని శరీరానికి బాగా పట్టించి మర్దనా చేయాలి. కాసేపు అయ్యాక స్నానం చేయాలి. తరచూ ఇలా చేస్తుంటే చర్మం మంచి రంగును పొందుతుంది. చర్మానికి సహజసిద్ధమైన నిగారింపు వస్తుంది. చర్మం కాంతివంతంగా మారి యవ్వనంగా కనిపిస్తుంది.

**సమృద్ధిగా పోషకాలు..:** కొబ్బరినూనెలో ఆవనూనెను కలిపి శిరోజాలకు రాస్తుండాలి. దీంతో అన్ని రకాల జుట్టు సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. జుట్టు రాలడం తగ్గుతుంది. శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా మారుతాయి.

ఆరోగ్యంగా ఉంటాయి. జుట్టు చిట్లడం తగ్గుతుంది. చుండ్రు నుంచి బయట పడవచ్చు.

100 గ్రాముల ఆవాలలో తేమ 6.5 గ్రాములు, పొటాషియం 20.3 మిల్లీగ్రాములు, కొవ్వులు 39.7 గ్రాములు, ఫైబర్ 4.8 గ్రాములు. పిండి పదార్థాలు 23.8 గ్రాములు, క్యాల్షియ 490 మిల్లీగ్రాములు, ఫాస్ఫరస్ 700 మిల్లీగ్రాములు, ఐరన్ 7.9 మిల్లీగ్రాములు, టోకోఫినాల్ 9.82 మిల్లీగ్రాములు ఉంటుంది. 100 గ్రాముల ఆవాలతో మనకు సుమారుగా 540 క్యాలరీల శక్తి లభిస్తుంది. ఆవాల ద్వారా మనకు ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలిగే మాట వాస్తవమే అయినప్పటికీ వేడి శరీరం ఉన్నవారు వీటిని తీసుకోరాదు. ఆవాలను చాలా తక్కువ మోతాదులో వాడుకుంటే ఎక్కువ ఫలితం పొందవచ్చు.

# మంచి ఆలోచనలే శ్రీరామరక్ష..

చెడు వ్యసనాలు వదిలి నిర్మల మనస్సుతో ఉన్నంత కాలం మనలను ఏ మలినం ఆవరించదు. ఓ రకంగా నిర్మలమైన మనస్సు ఆరోగ్యానికి హేతువు.మన మనస్సు చేసే మంచి ఆలోచనలతోనే మన దేహం కూడా అదుపులో ఉంటుంది. ఆరోగ్యంగా ఉంటుంది. చెడు ఆలోచనలను మన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. ఇకపోతే ఇది సత్యం. సత్యం కఠినంగానే ఉంటుంది. మనిషి సత్యవచస్సులోని ఆంతర్యాన్ని తెలుసుకొని ఆచరిస్తే, ఆ కఠినవచస్సు అమృతమయం అవుతుంది. అనేక వ్యసనాలకు మనిషి బానిస అవుతాడు. అలాంటివాడికి వ్యసనాలను మానుకొమ్మని చెప్పే మాటలు రుచించవు. నిప్పుల్లోకి దూకే మిడతకు ఆ నిప్పు కాల్చివేస్తుందనే సత్యం తెలియదు. అలాగే వ్యసనాలకు లోనైన మనిషికి వాటి పర్యవసానం ఎలా ఉంటుందో తెలియదు. వ్యసనపరుడికి తాత్కాలికంగా లభించే ఆనందం, సుఖమే నచ్చుతాయి. అందుకే వ్యసనపరులు వ్యసనపరులతోనే సహవాసం చేస్తారు. మంచివాళ్లు చెప్పే మాటలు వారి చెవులకు శూలాల్లా గుచ్చుకొంటాయి. గాడిదకు గంధం వాసన తెలియనట్లు, పందికి పరమాన్నపు రుచి తెలియనట్లే– వ్యసనపరుడికి హితవచన మహిమ తెలియదు. మనిషి బాగుపడాలం టే పెద్దలపట్ల భయమైనా ఉండాలి, లేదా మంచి విషయాలపై భక్తి అయినా ఉండాలి. భయం కాని, భక్తి కాని లేని మనిషి తెగిన గాలిపటంలా ఎక్కడ పతనమవుతాడో ఎవరికీ తెలియదు. చేతులు కాలాక ఆకులు పట్టుకొన్న చందంగా, మనిషి అధోగతిపాలైన తరవాత జ్ఞానోదయమైనా– చేయగలిగిందేమీ ఉండదు. మనిషికి భాగ్యదాయక క్షణాలు ఎప్పుడో కానీ రావు. అలా వచ్చినవాటిని చక్కగా ఉపయోగించుకొనేవాడికి జీవితం ఆనంద బృందావనం అవుతుంది. ఎవరో రావాలని, ఏదో చేయాలని భ్రమలో మునిగిపోతూ కర్తవ్యాన్ని మరచే మనిషిని దేవుడు కూడా బాగుపరచలేదు.

